నిజాంపేట : నందిగామలో ఎన్నికల ప్రచారం చేపడుతున్న మాజీ ఎంపీపీ సంపత్

చేగుంటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేగుంట మండలం రుక్మాపూర్‌లో వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి బంధువు సరితావెంకట్ నర్సింహారెడ్డి

మెదక్‌రూరల్ : మల్కాపూర్ తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్

మెదక్ మున్సిపాలిటీ : కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులు

శివ్వంపేట : గూడురులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు

నర్సాపూర్ ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, మే 6 : కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలు విని ప్రజలు మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఖాజాపూర్ , గిరిజన తండా, సంకాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట జడ్పీటీసీ మాధవి, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట : మహిళలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నర్సాపూర్ మున్సిపాలిటీ ప్రచారంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి


తూప్రాన్ : ఇమాంపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ రాణీ సత్యనారాయణ గౌడ్, మండలాధ్యక్షుడు బాబుల్ రెడ్డి

మనోహరాబాద్ మండలం కూచారంలో ఉపాధి కూలీలకు, మజ్జిగ అందిస్తున్న బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి నరేశ్ ముదిరాజ్

కాంగ్రెస్, బీజేపీ ప్రజలను పీడిస్తున్నాయి..

నర్సాపూర్, మే 6 : బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను పీడించే విధంగా పరిపాలన సాగిస్తున్నాయని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వెల్లడించారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనసూయ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యంగౌడ్, మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పార్టీ వీడడం వారి వ్యక్తిగత విషయం

చిలిపిచెడ్(కొల్చారం), మే 6 : కొంతమంది స్వార్థంతో పార్టీ వీడొచ్చు.. పార్టీ వీడడం వారి వ్యక్తిగత విషయం. దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కొల్చారం మండలంలోని కొంకోగు, జలాల్‌పూర్, పోతరెడ్డిపల్లిలో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంతమంది ఇటీవల బీఆర్ఎస్‌ను వీడిన వారు దాడులకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంపీపీ మంజుల, జడ్పీటీసీ మేఘమాల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్, మండల యూత్ అధ్యక్షుడు సంతోశ్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

రేగోడ్‌లో ఆవిష్కరిస్తున్న బసవేశ్వర విగ్రహం

బసవేశ్వర విగ్రహావిష్కరణ

రేగోడ్,మే 6 : మండల కేంద్రంలో నూతన బసవేశ్వర విగ్రహావిష్కరణ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాల్కి బసవలింగ పీఠాధిపతి వట్టిదేవరు, బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్య విశ్వగురు బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరశైవలింగాయత్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చేగుంట, మే 6 : మండల కేంద్రమైన చేగుంటకు చెందిన పేపర్ న్యాలపల్లి బాల్ రాజు, వారం రోజుల కింద కర్నాల్‌పల్లి ఎల్లమ్మ దేవాయలం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. చేగుంట వాసవి క్లబ్ అధ్యక్షుడు ఎంపీటీసీ అయిత పరంజ్యోతి, సొసైటీ డైరెక్టర్ రఘురాములు బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. బియ్యం, నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ప్రజల నెత్తిన భస్మాసుర హస్తం

వెల్దుర్తి, మే 6 : ఎంతో ఆశతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడితే నేడు ప్రజల నెత్తిన భస్మాసుర హస్తం పెట్టిందని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో నియోజకవర్గ, మండల బీజేపీ నాయకులు, శ్రేణులతో కలిసి స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ జూటా నెంబర్ 1 అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను అబద్ధాలు చెప్పడమే కాకుండా రాహుల్‌గాంధీతో సైతం అబద్ధాలు చెప్పించారన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రకటించిన రూ. 2500లను మహిళల ఖాతాలలో వేస్తున్నట్లు రాహుల్‌గాంధీతో చెప్పించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రచారంలో నియోజకవర్గ నాయకులు మల్లేశ్‌గౌడ్, రఘువీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహులు, నాయకులు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్, నవీన్, శివ కుమార్, వెంకటేశం, జనార్దన్‌రెడ్డి, అడివయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజలతో ఆప్యాయంగా మెలగాలి

సిద్దిపేట, ఏప్రిల్ 6 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలను ఆప్యాయంగా ఆహ్వానించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులకు ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓఆర్ఎస్, అత్యవసర సమయంలో ఉపయోగించే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డీఎంహెచ్‌వోలు ప్రభాకర్, శ్రీనివాస్, వినోద్ బాబ్జి, ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ విజయరాణి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

నివేదికలను సమర్పించాలి

ఎన్నికల సమీకృత ఫిర్యాదులు పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి

మెదక్, మే 6 (నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్రమ నగదు, మద్యం జప్తు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో గమనించే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు మొదలగు నివేదికలను ప్రతిరోజు సకాలంలో సమర్పించాలని సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి అన్నారు. సోమవారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్నికల సమీకృత ఫిర్యాదులు పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మెదక్‌లో కేసీఆర్ రోడ్ షో

మెదక్, మే 6 (నమస్తే తెలంగాణ) : నేడు మెదక్ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీ, రోడ్‌షోలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పాల్గొంటారని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు. సాయంత్రం 7:30 నిమిషాలకు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ నుంచి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ, అనంతరం రోడ్‌షో ఉంటుందని పేర్కొన్నారు.

రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీకి బుద్ధి చెప్పాలి

మాట్లాడుతున్న మాలమహానాడు నాయకులు

శివ్వంపేట, మే 6 : ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ అన్నారు. సోమవారం ఆయన శివ్వంపేట విలేకరులతో మాట్లాడారు. బీజేపీ పార్టీ మనువాదాన్ని తీసుకువచ్చి రిజర్వేషన్ల రద్దును ప్రోత్సహిస్తున్నదని, దీనికి వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుందని అన్నారు.

మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యాదయ్య

జాతీయ మాల మహానాడు శివ్వంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెన్నాపూర్ గ్రామానికి చెందిన ఆకుల యాదయ్యను నియమిస్తూ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల ఆనంద్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఊరట్ల శివ, యువజన జిల్లా అధ్యక్షుడు దాడిగ నరేశ్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు గోవు యాదగిరి, శివ్వంపేట అధ్యక్షుడు రాజు, చెన్నాపూర్ ఆకుల యాదగిరి, కుమార్, పోతురాజు, బాలేశ్, చంద్రయ్య, సంఘమేశ్వర్, పరమేశ్వర్, భిక్షపతి తదితరులు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, మే 6 (నమస్తే తెలంగాణ) : పోలింగ్ విధులు, ఎన్నికలకు సంబంధించిన ఇతర విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ సమీకృత కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్ నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లతో సెల్ కాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు.

అదనపు ఈవీఎంల రెండో రాండమైజేషన్

మెదక్, మే 6 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో రెండో ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మెదక్ పార్లమెంట్ స్థానానికి 44 మంది పోటీలో ఉన్నందున(01) నోటా ఎన్నికల సంఘం కేటాయించిన అదనపు ఈవీఎంలకు నియోజక వర్గాల వారీగా మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, సంగారెడ్డి, దుబ్బాక, పటాన్ చెరువు, గజ్వేల్‌లోని పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ల రెండో విడత రాండమైజేషన్‌ను ఈఎంఎస్ సాఫ్ట్ వేర్‌ను వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో జిల్లా ఎన్నికల అధికారి సోమవారం ఎన్నికల, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. నిబంధనల మేరకు ఆయా నియోజక వర్గాలకు కేటాయించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్

మెదక్ మున్సిపాలిటీ, మే 6 : పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ ఉపాధ్యాయులు కొంత మంది ఫారం 12 సమర్పించినప్పటికీ పోస్టల్ బ్యాలెట్ అందలేదు. ఇట్టి విషయంలో అధికారులు జోక్యం చేసుకోని త్వరగా అందజేయలంటూ సోమవారం ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీనివాస్‌రావు కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన శ్రీనివాస్‌రావు ప్రతి ఒక ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సౌకర్యం 8వ తేదీ వరకు కల్పిస్తాని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు రాజగోపాల్‌గౌడ్ తెలిపారు. ఆయన వెంట ఎస్టీయూ నాయకుల పోచయ్య, శివప్రసాద్, గొర్రె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

మాదిగలను మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలి

రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

చేగుంట, మే 6 : ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా రిజర్వేషన్లను తొలిగిస్తామంటున్న బీజేపీకి, మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా మాదిగల శక్తిఎంటో చూపించాలని, ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో సోమవారం మాట్లాడారు. మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉన్నటువంటి బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఉంటుందని,మెదక్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కోర్ కమిటీ సభ్యులు పొట్ట పెంజర రమేశ్, ఈదునూరి యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గురుగుల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్, ఖన్నా, బి హరిప్రసాద్, గుడ్డి కృష్ణ, తొంట దుర్గాపతి,చీమల భిక్షపతి, చీమల శేఖర్, ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు వరిగడ్డి చందు, ధర్మారపు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

చేగుంటలో మాట్లాడుతన్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

చిన్నారులతో మాతృ పాదపూజ

రామాయంపేట, మే 6 : తల్లులు విలువ తెలుసుకోవడానికే చిన్నారులతో మాతృపాద పూజను చేయిస్తున్నామని రామాయంపేట సత్యసాయిసేవా సమితి కన్వీనర్ యాచం శంకరయ్య గుప్తా అన్నారు. సోమవారం ఈశ్వరీభాయి వర్ధంతి సందర్భంగా రామాయంపేట పట్టణంలోని విద్యార్థులతో తల్లులకు పాదపూజా కార్యక్రమాన్ని చేపట్టి పట్టణంలోని ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులకు విద్యార్థులతో మజ్జిగ, పులిహోర, పండ్లను అందజేశారు. ఈశ్వరీభాయి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పైడి బాలకిషన్, భజన మండలి అధ్యక్షురాలు భారతిరెడ్డి యాదగిరి, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

తల్లికి పూజ చేస్తున్న చిన్నారులు

నీటిలో మునిగి యువకుడు మృతి

చిలిపిచెడ్(కొల్చారం), మే 6 : కొల్చారం మండలం పరిధిలోని పోతంశెట్టిపల్లి శివారులో ఏడుపాయల వనదుర్గా సమీపంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్సై మహ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం.. కొడిపల్లి మండలం సదాశివపల్లి గ్రామానికి చెందిన భూమేశ్,యశోదల కుమారుడు దుర్గేశ్(15) ఏడుపాయ దుర్గాభవానీ దర్శనానికి వెళ్లి నీటిలో మునిగిపోయి, మృతి చెందాడు. సమాచారం మేరకు ఎస్సై మృతదేహాన్ని పరిశీలించి మెదక్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

మెదక్ అర్బన్, మే 6 : అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బాలస్వామి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు అర్జీదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

రోడ్ షోను విజయవంతం చేయాలి

నర్సాపూర్, మే 6 : ఈ నెల 8న నర్సాపూర్ పట్టణంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్, నాయకులు సత్యం గౌడ్, గోపి, శేఖర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
LAND FOR SALE
★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630, 9989554915.
NT-5274

డాక్యుమెంటు పోయినది
నేను, పోతుల కిషన్ తండ్రి కిష్టయ్య, నివాసం: ఇం.నం. 1-13, పల్లెపహాడ్ గ్రామం, తొగుట మండలం, సిద్దిపేట జిల్లా, తెలియజేయునది ఏమనగా, నా యొక్క రిజిస్ట్రేషన్ ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు నం. 3765/2023 గలది మరియు అదే విధంగా రెండు రూ.100/- స్టాంప్ పేపర్లు (స్టాంప్ నం.లు AW019285, AW 19284) మరియు చెక్ నం. 000035 to 000050 గల చెక్ బుక్ గజ్వేల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి నా ఇంటికి బైక్‌పై వెళ్లుచుండగా పోయినవి. ఎవరికైన దొరికినయెడలా సంప్రదించగలరు. సెల్: నం. 9440656810

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.